## కొనసాగుతున్న ఎన్నికల నామినేషన్లు

**మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి 7, డోర్నకల్ నుంచి 4 దాఖలు**

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9: జిల్లాలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నది. గురువారం మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ (రెబల్)నుంచి నునావత్ రమేశ్, బీజేపీ నుంచి భూక్యా బాలూ నాయక్, బహుజన సమాజ్ పార్టీ నుంచి గుగులోత్ శేఖర్, భూక్యా మంగీలాల్ (స్వతంత్ర), జాటోత్ బిచ్చానాయక్ (మార్కిస్ట్స్ ఆఫ్ ఇండియా), ధరావత్ వెంకన్న (స్వతంత్ర అభ్యర్థి), జాటోత్ చక్రవర్తి (ధర్మసమాజ్ పార్టీ) నుంచి నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గం నుంచి రిపబ్లిక్ పార్టీ నుంచి బదావత్ రాజేశ్, బహుజన సమాజ్‌పార్టీ నుంచి గుగులోత్ పార్వతి, కాంగ్రెస్ నుంచి జాటోత్ రామచంద్రునాయక్, కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి పోరిక ప్రమీల నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశాంక పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరికీ అందుబాటులో న్యాయం..

**జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్**



మాట్లాడుతున్న జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9 : ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో తీసుకు రావాలన్నదే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వనరుల లేమితో ఏ ఒక్కరూ న్యాయానికి దూరం కావద్దని పేదలు, మహిళలు, వృద్ధులు, జైలులో మగ్గుతున్న వారు న్యాయ సేవాధికార సంస్థను ఉపయోగించుకుని న్యాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేశ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## సుష్మారాజేంద్రప్రసాద్‌కు సన్మానం



రెడ్యాతో కలిసి సుష్మారాజేందప్రసాద్‌ను సన్మానిస్తున్న మహిళాప్రజాప్రతినిధులు

చిన్నగూడూరు, నవంబర్9 : యువ పారిశ్రామిక వేత్తగా, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం డైరెక్టర్‌గా ఉన్న డీఎస్ సుష్మారాజేంద్రప్రసాద్ జాతీయ స్థాయిలో ఇటీవల ఉత్తమ పురస్కారం అందుకుంది. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్‌ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజస్ విభాగంలో విశేష ప్రతిభ చూపి రాష్ట్రపతి ద్రౌపతిముర్ము చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న సుష్మాను స్వగ్రామం ఉగ్గంపల్లిలో గురువారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే రెడ్యా, మండల ప్రజాప్రతినిధులు సుష్మాకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, మాజీ ఎంపీపీ గుడిపుడి మంజుల, జడ్పీటీసీ శారద, నిత్యారవిచంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూరకుమారి, హరిత తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు పరామర్శ

పెద్దవంగర, నవంబర్ 9 : మండలంలోని వడ్డేకొత్తపల్లికి చెందిన భూపతి రవణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, గురువారం రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు మృతురాలికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ శ్రీనివాస్, మల్లికార్జునాచారి, గురువయ్య, ఉప్పయ్య, జనార్దన్, మల్లయ్య, శ్రీను, మహేందర్ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు

# అప్పుడు పనులు చేయనోళ్లు.. ఇప్పుడు చేస్తరా..?

- ప్రతిపక్షాలవి ఝూటా మాటలు.. హామీలన్నీ నీటి మూటలే
- బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, సమగ్రాభివృద్ధి
- రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఉషాదయాకర్‌రావు



ప్రచారంలో మాట్లాడుతున్న ఉషాదయాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్ 9 : ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ప్రతిపక్షాలు ఆగమాగమవుతూ ఏం చేయాలో తెలియక ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారంలో భాగంగా.. డప్పుచప్పుళ్లతో విస్తృతంగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షాల మాటలు వింటే మోసపోతం.. గోసపడుతమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతోనే రాష్ట్రం సుభిక్షంగా, సమగ్రాభివృద్ధి సాధిస్తామన్నారు. ప్రజల మనిషిగా నిత్యం ప్రజలతో ఉండే దయాకర్‌రావు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయి, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి సోమేశ్వర్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, మాజీ జడ్పీటీసీ కమలాకర్‌నాయక్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, శ్రీనివాస్, వెంకన్న, వెంకట్‌రెడ్డి, మల్లికార్జునచారి, సుధాకర్, కుమారస్వామి, పూర్ణచందర్‌యాదవ్, రాజయాదవ్, బిక్షపతి, యూత్ నాయకులు హరీశ్ యాదవ్, అనుదీప్, రామ్మూర్తియాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి కన్వీనర్లు, మహిళలు పాల్గొన్నారు.

# రెడ్యానాయక్ భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలి

**బీఆర్ఎస్ యువనేత డీఎస్ రవిచంద్ర**



ఎల్లంపేటలో పార్టీ శ్రేణులతో డీఎస్ రవిచంద్ర

మరిపెడ, అక్టోబర్ 9 : సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించి, పార్టీ అభ్యున్నతికి పాటుపడేవారిని గుర్తుంచుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ యువనేత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. గురువారం మండలంలోని ఎల్లంపేటలో నర్సింహులపేట, మరిపెడ, కురవి మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మూడు వారాలు బీఆర్ఎస్ అభ్యర్థి, డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమం ఇంటింటా అందిందని నిర్భయంగా ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని సొంత పార్టీ నాయకులను సైతం కాంగ్రెస్ నమ్మకుండా స్థానికేతరుడైన రామచంద్రూనాయక్ టికెట్ ఇచ్చిందని ప్రజలు మాత్రం ఎందుకు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 9: మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో బెల్టు షాపులో మద్యం బాటిళ్లను డోర్నకల్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఝాన్సీ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకటేశ్ బెల్టు షాపులో మద్యం బాటిళ్లు విక్రయిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. రూ.3,087 విలువ చేసే 19 బాటిళ్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

దంతాలపల్లి, నవంబర్ 9: ఓటు హక్కును వినియోగించుకోవడంపై అవగాహన కల్పిస్తూ మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. దంతాలపల్లి జడ్పీఎస్ఎస్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ తీశారు. ఎంపీవో అఫ్జర్ పాషా, ఏఎస్సై తారాసింగ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, విద్యార్థులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రైలెక్కిన జేసీబీలు

డోర్నకల్, నవంబర్ 9: కాజీపేట నుంచి డోర్నకల్ వైపు వస్తున్న గూడ్స్ రైలులో గురువారం జేసీబీలను తరలించారు. ఈ రైలు బుద్ధారం గేట్ వద్ద సిగ్నల్ ఇవ్వకపోవడంతో 10 నిమిషాలు నిలిచింది. దీంతో స్థానికులు ఆసక్తిగా తిలకించారు. సెల్ఫీలు దిగి, వీడియోలు తీశారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.



రైలుపై తరలుతున్న జేసీబీలు

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

తొర్రూరు, నవంబర్ 9: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఖమ్మం–వరంగల్ జాతీయ రహదారిపై గురువారం జరిగింది. వెలికట్ట గ్రామశివారు గీతా ఆశ్రమం వద్ద గుర్తు తెలియని వాహనం బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై జగదీశ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన ముద్దెరబోయిన యాకయ్యగా స్థానికులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### న్యాయం చేయాలని బంధువుల ఆందోళన

వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాకయ్య కుటుంబానికి న్యాయం చేయాలని అతడి బంధువులు ఆందోళన చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన ముద్రబోయిన యాకయ్య(60) గ్రామంలో కిరాణ షాపు నిర్వహిస్తున్నాడు. బైక్‌పై తొర్రూరుకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడని లిపారు. విషయం తెలుసుకున్న అతడి బంధువులు కుటుంబ సభ్యులతో రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచ్ సంకినేని ఉప్పలమ్మ, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, సంకినేని నవీన్‌కుమార్, ఐత రాంచందర్, పూస మధు, చందు రాము, గ్రామస్తులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతదేహంతో ఆందోళన చేశారు. సీఐ సత్యనారాయణ అక్కడికి చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మార్చురీకి తరలించారు. యాకయ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. మృతుడికి భార్య భారతమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# ఘనంగా న్యాయసేవా దినోత్సవం

వరంగల్ లీగల్, నవంబర్ 9 : న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఉపేందర్‌రావు, శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం హనుమకొండ కోర్టు ప్రాంగణం నుంచి కాళోజీ మార్గ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రాధాదేవి, కృష్ణమూర్తి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాదేవి మాట్లాడుతూ.. చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు జాతీయ న్యాయ సేవా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా బడుగు, బలహీన వర్గాల వారికి ఉచితంగా న్యాయవాదులను సమకూర్చి, న్యాయ సహాయం అందిస్తామన్నారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ.. న్యాయం దృష్టిలో అందరూ సమానమేనని, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా బీద, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం కోసం న్యాయ సేవాధికార సంస్థలు ఉద్భవించాయన్నారు. ర్యాలీలో వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయమూర్తులు వై సత్యేంద్ర, సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, వరంగల్, కాజీపేట సీఐలు వెంకన్న, సుజాత, రెండు జిల్లాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్లు ఆనంద్ మోహన్ పాల్గొన్నారు.